# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



శనివారం 31
ఆగస్టు 2024, పేజీలు 08


### బెల్లంపల్లి పురపాలక సంఘ

## అభివృద్ధికి సమిష్టి కృషి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పురపాలక సంఘ అభివృద్ధికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం రోజున జిల్లాలోని బెల్లంపల్లి పట్టణం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్పర్సన్ జక్కుల శ్వేత అధ్యక్షతన జరిగిన



సాధారణ సమావేశానికి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ పురపాలక సంఘ అభివృద్ధి దిశగా అధికారులు ప్రజాప్రతినిధులు సమిష్టిగా అభివృద్ధి చేయాలని తెలిపారు. నూతనంగా నిర్మించిన సమీకృత కూరగాయల మాంసపు మార్కెట్ భవనంలోని 105 షాపులు పొందినవారు 20వేల రూపాయల డిపాజిట్ చెల్లించి, 100 రూపాయల బాండ్ పేపర్ పై ఒప్పందం చేసుకోవాలని, ఒక్క స్టాల్ కు నెలకు 2000 వేల రూపాయల అద్దె ప్రతినెల 3వ తేదీ లోపు చెల్లించాలని, ఎవరైనా వరుసగా మూడు నెలల అద్దె చెల్లించనిచో ఏలాంటి నోటీసు లేకుండా అట్టి షాపును వేరే వ్యాపారస్తులకు కేటాయించడం జరుగుతుందని, వారు చెల్లించిన డిపాజిట్ మొత్తం 20వేల రూపాయలు జప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. 27 షాపులకు గాను 50వేల రూపాయలు డిపాజిట్ చెల్లించి వంద రూపాయల బాండ్ పేపర్ పై ఒప్పందం చేసుకోవాలని, క్రమం తప్పకుండా అదే చెల్లించాలని, లేనిచో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. వినాయక నిమజ్జనంలో భాగంగా విగ్రహాలను పోచమ్మ చెరువులో నిమజ్జనం చేసేందుకు, సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా పట్టణంలో మహిళలు బతుకమ్మ ఆడే స్థలంలో లైటింగ్స్, ఇతర ఏర్పాట్లు చేసేందుకు, వర్షాకాలం దృష్ట్యా దోమల వలన వ్యాధులు ప్రబలకుండా రెండు దోమల ఫాగింగ్ మిషన్ మరమత్తు చేసేందుకు గాను అయ్యే ఖర్చు మున్సిపల్ సాధారణ నిధులనుండి చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యుత్ స్తంభాలకు సంబంధించి ఒక కోటి రూపాయల నిధులు మంజూరుకై కౌన్సిల్ సభ్యులు జిల్లా కలెక్టర్ కు విన్నవించగా సానుకూలంగా స్పందించారు. ఈ సాధారణ సమావేశంలో ప్రతిపాదించిన అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ప్రతినిధి,30ఆగస్టు, సూర్య మేజర్ న్యూస్ :**

దేశానికి భావిపౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దే ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా సమన్వయకర్త కె. నాగేశ్వర్రావు, జోనల్ అధికారి హెచ్. అరుణకుమారిలతో కలిసి టి.జి.ఎస్. డబ్ల్యు,ఆర్.ఎస్. ప్రిన్సిపాళ్ళు, కరస్పాండెంట్లు,భవన యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశానికి భావి పౌరులను అందించే ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయి సౌకర్యాలు,నాణ్యమైన విద్యాబోధన, క్రీడా రంగంలో తర్ఫీదు సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. జిల్లాలోని 9టి.జి.ఎస్. డబ్ల్యు, ఆర్.ఎస్. పాఠశాలలలో 4 పాఠశాలలు ప్రైవేట్ భవనాలలో నిర్వహించడం జరుగుతుందని, ఈ పాఠశాలల భవనాలకు యజమానుల సమన్వయంతో మేజర్, మైనర్ మరమ్మత్తులు, డ్రైనేజీ వ్యవస్థ, చెదల నివారణ, బోర్ వెల్స్,తలుపులు, నల్లా కనెక్షన్లు, విద్యుత్ సరఫరా ఇతరత్రా అన్ని సౌకర్యాలను సమర్థవంతంగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాలల స్వంత భవనాల నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాలను పరిశీలించాలని, పూర్తి వివరాలతో నివేదిక అందించినట్లయితే తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,విద్యార్థులకు అవసరమైన మందుల వివరాలు అందించినట్లయితే సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. శిథిలావస్థ భవనాలలో కొనసాగుతున్న పాఠశాలలను వీలైనంత త్వరగాసురక్షిత భవనాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని,పాఠశాలల భవనాల సమీపంలో వీధి దీపాలు, విద్యుత్స మస్యలు లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల ప్రవర్తనా తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ,ఆగష్టు 30, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలోని విద్య,వసతులు, ఇతర సమాచారాన్ని అధ్యాపకులు,విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాలలోని తరగతి గదులు, ప్రాక్టికల్, ఫిజియాలజి, మ్యూజియం, డిసెక్షన్, వివిధ విభాగాలు పరిశీలించారు. వైద్య విద్యార్థుల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన వైద్య విద్యతోపాటు అన్ని విభాగాల్లో మెరుగైన వసతులు కల్పించాలని ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలపై అధ్యాపకులకు, సిబ్బందికి పలు కీలక సూచనలు చేశారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని వైద్య విద్యార్థినిల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్లు దరహాస, దినేష్ కుమార్ లు,జిల్లా ప్రభుత్వాసుపత్రి పర్యవేక్షకులు సునీల్ కుమార్,తహసీల్దార్ రాజు,అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.




### ఇచ్చోడలో మహిళా శక్తి క్యాంటీన్

## ప్రారంబించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఇచ్చోడ ఆగష్టు 30 సూర్య మేజర్ న్యూస్**

మహిళా శక్తి క్యాంటీన్లను సద్వినియోగం చేసుకోవాలని, వాటి ద్వారా నాణ్యమైన భోజ నం అందించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా



అన్నారు. ఇచ్చోడ మండలం లోని పాత బస్టాండ్ ఎదురుగా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ను జిల్లా పాలనాధి కారి రాజర్షిషా బోథ్ శాసన సభ్యులు అనిల్ జాదవ్తో కలసి శుక్రవారం ప్రారంభించా రు. అనంతరం క్యాంటీన్ ను పరిశీలించి బోజనము లో నా ణ్యతా ప్రమాణాలు పాటించి క్యాంటీన్ను నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజ్ మోహన్,హార్టి కల్చర్ అధికారి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొ న్నారు.



సూర్య
శనివారం 31 ఆగస్టు 2024

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్:**

విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బెల్లంపల్లి మండలం లంబడితండాలో గల తెలంగాణ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదులు,వసతిగృహంలోని విద్యార్థుల



గదులు,భోజనశాల,వంటశాల, భవన పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్ని సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో కార్యచరణ ప్రకారంగా పాఠ్యాంశాలను బోధించాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వార్షిక పరీక్షలలో ఉన్నత ఫలితాలు సాధించేగా దిశగా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,పాఠశాల,కళాశాల,వసతిగృహంలో పారిశుద్ధ్యం విషయంపై దృష్టి సారించాలని తెలిపారు.మెను ప్రకారం పౌష్టికాహారం అందించాలని,విద్యార్థుల శారీరక,మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని, శుద్ధమైన త్రాగునీరు అందించడంపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనులో పొందుపర్చిన ప్రకారం ఆహారం అందించాలని, వంట చేసే సమయంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని,నాణ్యమైన నిత్యావసర సరుకులు,తాజా కూరగాయలు వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరీక్షించారు. అందుతున్న సౌకర్యాలపై విద్యార్థులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ఆహారం, త్రాగునీరు తీసుకోవడానికి ముందు తప్పనిసరిగా చేతులను శుభ్రపర్చుకోవాలని విద్యార్థులకు వివరించారు. అనంతరం సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాలను సందర్శించి పరిసరాలను, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ మండలంలోని తర్లపాడ్ గ్రామంలో రానున్న గణేష్ ఉత్సవాలపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం రోజున పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఖానాపూర్ ఎస్సై లింబాద్రి మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు విగ్రహం ఎత్తు, ఎక్కడ, ఎప్పుడు నిమజ్జనం చేస్తారో పోలీసులకు తెలియజేయాలని సూచించారు. దీంతో తగిన భద్రతా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సెల్ ఫోన్‌లో వచ్చే మెసేజీలను నమ్మి మోసపోవద్దన్నారు. సెల్‌ఫోన్‌లో గిఫ్ట్‌లు వచ్చాయని సమాచారం వస్తే ఎవరూ డబ్బులు కట్ట వద్దన్నారు. ఒకసారి లింక్‌కు కనెక్ట్ అయితే బ్యాంకు ఖాతాలో ఉన్న డబ్బులు లాగేస్తారన్నారు.ఎవరైనా సైబర్ నేరానికి గురి అయితే వెంటనే 1930 కి ఫిర్యాదు చేయాలన్నారు. ఇందులో ఎస్సై లైంబద్రి తో పాటు పోలీసు సిబ్బంది సంతోష్,మహేష్,రాజేశ్వర్,తిరుపతి,



గ్రామస్తులు నర్సయ్య, రత్నం చిన్న బాపు, భీమయ్య, నగేష్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**శ్రీరాంపూర్, ఆగష్టు 30, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మున్సిపాలిటీలో పరిసరాలను ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని, ఫ్రైడే డ్రై డే కార్యక్రమము ను శుక్రవారం మున్సిపాలిటీ కమిషనర్ సతీష్, మున్సిపాలిటీలోని 17, 25 వ వార్డులలో స్థానిక కౌన్సిలర్లతో కలిసి కార్యక్రమమును నిర్వహించినారు. ఈ సందర్భంగా కమిషనర్ సతీష్, మాట్లాడుతూ, మున్సిపాలిటీలో



డెంగ్యూ చికెన్ గున్య, కలరా, మలేరియా, దోమల నివారణకు, అవి వృద్ధి చెందకుండా ఉండడానికి, ఈ ఫ్రైడే డ్రై డే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. ఇంటి పరిసరాల లో పగిలిన కుండలు, డబ్బాలు, కొబ్బరి బొండాలు, కూలర్స్, టైర్స్, పాత ప్లాస్టిక్ సామాన్లు, డ్రమ్ములు, మొదలగు వాటిలో నీరు నిలువకుండా చూడాలని, ప్రతి శుక్రవారం విద్యార్థులు వ్యాపారస్తులు అందరూ చుట్టూ ఉన్న పరిసరాలలో నీరు నిలవకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మున్సిపాలిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కాగజ్ నగర్, 30 ఆగస్ట్, సూర్య మేజర్ న్యూస్:**

పట్టణంలోని త్రిశూల్ పహాడ్ సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా 128 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముభారక్ చెక్కులు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే 5 సంవత్సరాలు అర్హులైన ప్రతి ఒక్కరి కళ్యాణ లక్ష్మి కానీ, షాదీ ముభారక్ ఫైల్ తన వద్ద పెండింగ్ లో ఉండవని వెను వెంటనే సంతకాలు చేసి ఎమ్మార్వోలకు పంపుతామని, తనకు ఆ పార్టీ ఈ పార్టీ అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరికీ పని చేసి పెడతానని అన్నారు. అలాగే మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా తీసుకువస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కిరణ్, పుష్పలత, మున్సిపల్ చైర్మన్ షాహిన్ సుల్తానా, కౌన్సిలర్లు, భాజపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బడిలో మొక్కలు నాటిన స్వచ్ఛంద సంస్థ వాలంటీర్లు

**బజార్ హత్నూర్, ఆగష్టు 30,సూర్య మేజర్ న్యూస్**

బజార్ హత్నూర్ మండలపరిధిలోగల జవహర్ నగర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో శ్రీ రాజ రాజేశ్వర డిగ్రీ కళాశాల జాతీయ సేవాపథకం వాలంటీర్లు (స్వచ్ఛంద కార్యకర్తలు )శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి మొక్కలు నాటారు. 2024-25 విద్యా సంవత్సరంలో భాగంగా శ్రీ రాజరాజేశ్వర విద్యాసంస్థల అధ్వర్యంలో సుమారు 1000 మొక్కలను నాటడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆ కళాశాల కరస్పాండెంట్ స్వర్ణలత తెలిపారు.దీనిలో భాగంగానే ఈ రోజు మొక్కలను నాటామన్నారు.శ్రీ రాజరాజేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గిరిజాపతి మాట్లడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం, వాటి సంరక్షణ,ప్రాధాన్యత చాలా అవసరం అని వివరించారు.పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి పౌరుడు పైన ఉందని పేర్కొన్నారు.జవహర్ నగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు సదానందం మాట్లాడుతూ రాజ రాజేశ్వర డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ద్వారా మొక్కలు నటించడం శుభపరిణామమని ఇలాంటి కార్యక్రమములో భాగస్వామ్యం అవుతున్న విద్యార్థులనుఅభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాల అధ్యాపకులు, జాతీయ సేవా పథక వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పంచాయతీ రికార్డుల పరిశీలన

**ఖానాపూర్, సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ మండలంలోని మేదంపల్లి గ్రామ పంచాయతీ రికార్డులని డివిజనల్ పంచాయతీ అధికారి రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డుల్లో అన్ని వివరాలను నమోదు చేయాలన్నరు గ్రామ పంచాయతీ సిబ్బందికి తెలిపారు. అనంతరం గ్రామంలో డ్రైడే ఫ్రైడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు అందరూ ప్రతి




శుక్రవారం రోజున ఇంటి వద్ద ఉన్న పరిసరాలను శుభ్రం చేసుకోవాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఇందులో ఎంపిఓ రత్నాకర్ రావ్, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద ఎత్తున బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదును చేపట్టాలి




**లక్ష్మణ చాంద, ఆగష్టు 30,సూర్య మేజర్ న్యూస్**

పెద్ద ఎత్తున పార్టీ సభ్యత్వాన్ని చేపట్టాలని బీజేపి రాష్ట్ర నాయకులు రావుల రామనాథ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం రోజున బీజేపి మండల పార్టీ కన్వీనర్ పొలాస గోవర్ధన్ అధ్యక్షతన స్థానిక డిఎన్ఆర్ ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన పార్టీ సభ్యత్వ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి పోలింగ్ బూత్ లో 200 మందికి తగ్గకుండా సభ్యులను చేర్చుకోవాలని ఆయన సూచించారు. అన్ని వర్గాల ప్రజలను పార్టీలోకి చేర్చుకోవాలని సభ్యత్వం తోనే పార్టీ మనుగడ సాధిస్తుందని వచ్చే స్థానిక ఎన్నికల్లో 90% వరకు బీజేపి అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. మహిళలు కూడా ముందుకు వచ్చి పార్టీ సభ్యత్వాన్ని పెద్ద ఎత్తున చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు అడ్వాల రమేష్, భూపాల్ రెడ్డి, సురకంటి ముత్యంరెడ్డి, అల్లూరి రాజు, రంజిత్, జీవన్ రెడ్డి, గంగాధర్, చంద్రమోహన్ రెడ్డి, ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సైబర్ నేరాలకు విద్యార్థులు బలి కావొద్దు

### బాసర ఐఐఐటి ఎస్సై పుష్పావతి

**ముధోల్,సూర్య మేజర్ న్యూస్**

సైబర్ నేరాలకు విద్యార్థులు బలికావొద్దని బాసర ఐఐఐటి ఎస్సై పుష్పావతి సూచించారు.శుక్రవారం మండల కేంద్రంలోని శిశు మందిర్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మొబైల్ వాడకాన్ని పిల్లలు తగ్గించి విద్యతో పాటు ఆటలపై దృష్టి పెట్టి భావి భవిష్యత్తుకు ముందడుగు వేయాలని సూచించారు. ప్రస్తుత సమయంలో స్త్రీలు సైబర్ నేరాలకు గురవుతున్నారని సైబర్ నేరగాళ్ల బారీ నుండి తప్పించుకునేవిధంగా పోలీసు వ్యవస్థ ప్రత్యేక దృష్టి సారిస్తోందని పోలీసుల సేవలు ప్రతి ఒక్కరూ వినయోగించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు రాజమణి, ప్రధానచార్యులు రాజు, ఉపాధ్యాయురాలు స్వప్న శర్మ, పాఠశాల ఆచార్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

- సీజనల్ వ్యాధుల పట్ల

### జిల్లా డిఎంహెచ్‌వో తుకారంకు వినతిపత్రం

**ఆసిఫాబాద్,30 ఆగస్టు, సూర్య మేజర్ న్యూస్**






కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పిహెచ్‌సి ఆస్పత్రులలో రోగులకు కావలసిన మందులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కువ ఉన్నందువలన ప్రతి ఒక్క ఆసుపత్రిలో ప్రజలకు వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని జిల్లా వ్యాప్తంగా మలేరియా డెంగ్యూ తీవ్ర స్థాయిలో ఉండడం వలన వ్యాధులకు రోజులు బలవుతున్నారు, కావున జిల్లాను హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించి గ్రామ గ్రామాన మెడికల్ క్యాంపులు నిర్వహించే విధంగా ఈ విధంగా విద్య సంస్థలు వసతి గృహలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి, ఇప్పటికే చాలామంది విద్యార్థులు జ్వరము ఇతర అనారోగ్య సమస్యలతో మరణించారు, కావున విద్యార్థుల మరణాలను అరికట్టాలి, సీజనల్ వ్యాధులను తరిమికొట్టాలనీ ప్రవేట్ ఆసుపత్రిలో ఫీజుల పట్టికలు లేవు, ఫీజుల దోపిడీని అరికట్టాలి, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్‌లను నియమించాలని డిఎంహెచ్‌వో తుకారాం ప్రజా సంఘాలు DYFI,TAGS,KVPS,CITU ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గెడం టికనంద్, టి ఏ జి ఎస్, జిల్లా అధ్యక్షురాలు కొరింగ మాల శ్రీ, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాజేందర్, టీఏజీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోట శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దుర్గం నిఖిల్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు జాడి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## మండల దళిత మోర్చా, గిరిజన మోర్చా అధ్యక్షుల నియామకం

**గుడిహత్నూర్: ఆగస్టు, 30, మేజర్ సూర్య న్యూస్:**

బీజేపీ మండల దళిత మోర్చా అధ్యక్షునిగాతోషం గ్రామానికి చెందిన జునుగురి మహేష్ గిరిజన మోర్చా అధ్యక్షునిగామల్లాపూర్ గ్రామానికి చెందిన మెస్రం సునీల్ ఎన్నికయ్యారు ఈ మేరకు శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు ఈ సందర్భంగా జునుగురి మహేష్ మరియు సునీల్ మాట్లాడుతూ మా పై నమ్మకంతో దళిత మోర్చా , గిరిజన మోర్చా అధ్యక్షులు గా పదవులను ఇచ్చిన రాష్ట్ర నాయకత్వానికి ,జిల్లా అధ్యక్షులు పతంగేబ్రహ్మానంద్, పార్లమెంట్ కో కన్వీనర్ మయూర్ జేకటే,బీజేపీ మండల నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండిపార్టీ కోసం సాయా శక్తులపని చేస్తామని అన్నారు.





## జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి కి సన్మానం

**ఇచ్చోడ ఆగష్టు 30 సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మం డల పరిధిలోని దుబార్ పేట్ గ్రామానికి చెందిన ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం డైరె క్టర్ ప్రముఖ ఆదివాసీ కళాకా రుడు కాత్లే శ్రీధర్ శుక్రవారం లక్షే టిపేట్



క్యాంప్ ఆఫీస్ లో తెలం గాణ రాష్ట్ర గిరిజన కో ఆ పరేటి వ్ ఫైనాన్స్ డెవలప్మెంట్ చైర్మన్ కోట్నాక తిరుపతి నీ మ ర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆదివాసీ కళాకారులు కాత్లే శ్రీధర్ మాట్లా డుతూ ఆదివాసీ కళాకారులను ప్రభుత్వం ఆదరించాలని, వారి కి ఉన్న సమస్యలన్నీ తీర్చి వారి కి జీవన ఉపాధి కల్పించాలనీ కోరారు.ఈ సందర్భంగా జిసిసి చైర్మన్ కోట్నాక తిరుపతి మా ట్లాడుతూ ఆదివాసీలలో అనేక సంప్రదాయాలు ఉన్నాయని ప్రపంచం తోనే పోల్చుకున్న ఈ రోజు భిన్నత్వంలో ఏకత్వంలో ఆదివాసి సమాజం మేదులు తుందని, ఆదివాసులు జీవిం చేది అడవిలో నైనా వారు అడ వితో మమేకమై ఆకి పెన్ నుం డి మొదలుకునీ పెర్సాపెన్ వరకు చేసే ఆచార వ్యవహారా లు, పండగలు, సంస్కృతి సాం ప్రదాయాలు, చూడడానికి కను ల పండగ ఉంటాయని, వాటిని రక్షించే బాధ్యత మాకు ఉందని అన్నారు. కళాకారులకు ఎటు వంటి సమస్యలు ఉన్నా వాటి ని తీర్చి కళాకారులను ఆదు కుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సకల కళా సంక్షేమ సంఘం డైరెక్టర్ ప్రముఖ ఆదివాసీ కళాకారులు కాత్లే శ్రీధర్, కార్యదర్శి ఆనంద్, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి సోయం విక్రమ్, సభ్యులు సోయాం నరేష్, కాత్లే శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

## టీజిపిఏసెట్ తరగతులు ప్రారంభం




**బోథ్, ఆగష్టు 30,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీజిపిఏసెట్ తరగతుల నిర్వహణను అట్టహాసంగా శుక్రవారం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కోవా విటల్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటర్మీడియట్ కళాశాలలో ఎపిఏసెట్ ఈ. ఎ.పిసెట్ 2025 ఈ సంవత్సరానికి సంబంధించి ఇప్పటి నుండే కళాశాలలో కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని,ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,విద్యార్థులు వారి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు లక్ష్మణ్, సురేష్, రాజు, అనిల్, నాందేవ్, ఫరీదా, సమ్రీన్, ఆసియా బేగం తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

### లారీని ఢీకొట్టిన కారు ఒకరు మృతి ముగ్గురికి గాయాలు

**నేరడిగొండ, ఆగష్టు 30,సూర్య మేజర్ న్యూస్**

కోర్టికల్ గ్రామ సమీపంలో లారీని కారు వెనుక నుండి ఢీకొట్టడం వల్ల అందులో ప్రయాణిస్తున్న మహిళా మృతి చెందింది. ముగ్గురికి తీవ్ర గాయాలు అయినాయి.మృతి చెందిన మహిళ సిరికొండ మండలానికి చెందిన ముత్యపు లాస్యగా గుర్తించారు. గాయలైన వారిని నిర్మల్ ఆస్పత్రికి తరలించినట్లు అక్కడున్నవారు తెలిపారు.



## ఘనంగా పులాజి బాబా శత జయంతి ఉత్సవాలు

**తలమడుగు ఆగస్టు 30 సూర్య మేజర్ న్యూస్:**

ఆధ్యాత్మిక ధ్యాన గురువు పరమహంస సద్గురువు పులాజి బాబా శత జయంతి ఉత్సవాలను శుక్రవారం మండల కేంద్రంలోని పులాజి బాబా ధ్యాన కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పులాజి బాబా చూపిన ధ్యాన మార్గంలో నడుచుకోవాలని కోరారు.నేటి ఉరుకులు పరుగుల జీవితంలో మనిషికి మనశ్శాంతి లేక వ్యాధుల బారిన పడుతున్నారన్నారు. వ్యాధులను రాకుండా మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పులాజి బాబా చూపిన



ధ్యాన మార్గంలో నడుచుకోవాలని కోరారు. అనంతరం పులాజి బాబా శత జయంతి ఉత్సవాల సందర్భంగా. ధ్యాన కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం పిడుగు అభిరామ్ రెడ్డి ధ్యాన మందిరానికి 50 స్టీల్ ప్లేట్లను శతజయంతి సందర్భంగా విరాళంగా అందజేశారు.ఇందులో సీనియర్ మాస్టర్ సునీత వెంకట్ ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నీలగిరి అశోక్ కార్యదర్శి సునీత రెడ్డి, ఇందిరమ్మ రాధమ్మ అనిత,.పోచన్న,నవీన్ రెడ్డి, శ్రీకాంత్,గంగన్న రవికాంత్ యాదవ్,నారాయణ, ఆనంద్, కేశవ్ పులాజి బాబా కమిటీ సభ్యులు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో తీజ్ నిమజ్జన సంబరాల్లో పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**నేరడిగొండ, ఆగష్టు 30,సూర్య మేజర్ న్యూస్**

నెరడిగొండ మండలంలోని లఖంపూర్ లో గల ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో జరిగిన బంజారా తీజ్ నిమజ్జన సంబరాల్లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత మొట్ట మొదటిసారిగా పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే కి విద్యార్థులు ఘన స్వాగతం పలికి పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి బంజారా తీజ్ సాంప్రదాయ కార్యక్రమాలు చేసి విద్యార్థులతో నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు చక్కటి నృత్యాలు సైతం నేర్చుకోవడం బాగుందన్నారు. పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు ఉన్న ఏ రాత్రికైనా తనని సంప్రదించవచ్చని నిమిషాల్లో పాఠశాలకు చేరుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



సూర్య
శనివారం 31 ఆగస్టు 2024

## శ్రీశ్రీశ్రీ పరమహంస సద్గురు పులజీ బాబా 100 వ జన్మదిన మహోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

**జైనూర్ ఆగస్టు30 సూర్య మేజర్ న్యూస్**

కొమురంభీం అసిఫాబాద్ జిల్లా జైనుర్ మండలంలోని పట్నాపూర్ గ్రామంలో గల పరమహంస సద్గురు పూలజీ బాబా ధ్యానకేంద్రలో 100 వ జన్మదిన మహోత్సవంలో జరుపుకున్నారు. కొమురంభీం అసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లాఎస్పీ డి వి శ్రీనివాస్ రావు, పివో చాహత్ బజ్పెయ్,



పాల్గొన్నారు.పూజలు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా చెప్పిన మాటలను గుర్తు చేశారు. మనం విశ్వంలో ఉన్నాం విశ్వం మనలో ఉంది అన్నారు. అందరూ బాబా ధ్యాన మార్గంలో నడుస్తూ భక్తి శ్రద్ధలతో నడుచుకుంటున్నారని అని అన్నారు. భక్తులు




ప్రతి గ్రామాలలో బాబా ధ్యాన మందిరములు ఏర్పాటు చేసుకొని ధ్యాన చింతలో ఉంటున్నారు. అని అన్నారు.సంస్థాన్ ఆద్యుక్షుడు ఇంగిలే కేశవ్ రావు అనంతరం మాట్లాడుతూ భక్తులకు మెడికల్ క్యాంపులు భోజనం అన్ని రకాల సౌకారం కల్పించారు.శ్రీ పులాజి బాబా జన్మదిన వేడుకలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2018 నుంచి



అధికారికంగా నిర్వహిస్తోంది జన్మదిన వేడుకలకు మహారాష్ట్ర రాజస్థాన్ మధ్యప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ మరియు ఇతర రాష్ట్రాల నుంచి లక్షలలో భక్తులు బాబా దర్శనం కొరకు వచ్చారు.ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, మండలం ఎంపీడీఓ ప్రజాప్రతినిధులు భక్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలకు సరైన ధ్రువపత్రాలు లేకుండా తప్పుడు నెంబర్ ప్లేట్లు పెట్టుకొని వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు- డిసిపి భాస్కర్

**జన్నారం, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రతి ఒక్క వాహనాలకు సంబంధించి సరైన ద్రువ పత్రాలు లేకుండా తప్పుడు నెంబర్ ప్లేట్లు పెట్టుకొని వాహనాలు నడిపితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంచిర్యాల డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎగిడి భాస్కర్ స్పష్టం చేశారు. శుక్రవారం డిసిపి ఎగిడి భాస్కర్ మాట్లాడుతూ బైకులతో పాటు ఇతర వాహనాలను డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్నారని అలా నడిపితే ప్రమాదాలు జరిగినప్పుడు అనేక రకాల ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలన్నారు కొందరు తాత్కాలిక రిజిస్ట్రేషన్ లతోనే వాహనాలను రిజిస్ట్రేషన్ చేయించకుండా నడుపుతున్నారని అట్టి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని ఇందులో ఎలాంటి అనుమానం లేదని వాహనదారుడు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. అర్హత లేని వాహనాలపై ప్రెస్, ఆర్మీ, పోలీస్, ఇతర శాఖల స్టిక్కర్లు ఉంటే తొలగించాలని అదేవిధంగా వాహనాలకు నెంబర్ ప్లేట్స్ ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ఉండాలని వాహనాలకు సంబంధించిన సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని ద్విచక్ర వాహనదారులు కంపెనీ నుండి వచ్చిన సైలెన్సర్ లను కాకుండా మాడిఫై చేస్తే వాటిని సెప్టెంబర్ 2 తేదీలోపు తొలగించాలని వాహనదారులకు ముందస్తుగా సమాచారం ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా సెప్టెంబర్ 3 నుంచి రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రతిరోజు స్పెషల్ రేపు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా అలాగే ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై జరిమాణాలు విధించడంతోపాటు వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు అలాగే కొన్ని చోట్ల కొంతమంది పోలీస్, ఆర్మీ, ఇతర డిపార్ట్మెంట్ స్టిక్కర్, మీడియా సంస్థల్లో పని చేయకుండా ప్రెస్ అని యదేచ్ఛగా తమ వాహనాలపై పెద్దపెద్ద అక్షరాలు వేసుకొని విచ్చలవిడిగా తిరుగుతున్నారని అలాంటివారు వెంటనే తొలగించాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే వాహనాలకు నెంబర్ ప్లేట్లను తమకు ఇష్టం వచ్చినట్లుగా ఇతరులను ఆకర్షించేట్లుగా మార్చేస్తున్నారని అలాగే వాహనాలు నెంబర్లు ట్యాంపరింగ్ చేయడంతో పాటు నెంబర్ ప్లేట్ లేకుండా నెంబర్ కనిపించకుండా నెంబర్ ప్లేట్లపై స్టిక్కర్లు అందించడం రకరకాల డిజైన్లతో నెంబర్ ప్లేట్స్ ఏర్పాటు చేయడం నేరమవుతుందని అన్నారు. వాస్తవానికి రోడ్డు ప్రమాదాల్లో గాని తదితర కేసులు చేదించడంలో వాహనాల నెంబర్లే కీలకమని అలాంటి వాహనాల నెంబర్లు కనబడకుండా కొందరు ఇష్టరాజ్యాంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వాహనాలు నెంబర్ ప్లేట్లు రవాణా శాఖ నిబంధనలకు అనుగుణంగా హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేటు తప్పనిసరిగా ఉండాలని పైన పేర్కొన్న విషయాలపై ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని లేనియెడల కటకటాలు అనుభవించాల్సి వస్తుందని అలాగే పోలీసుల సూచనలు పాటిస్తే అందరూ బాగుంటారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని డి సి పి ఎల్ భాస్కర్ స్పష్టం చేశారు.



## రైతులు ఆయిల్ ఫామ్ పై ఉత్సాహం చూపించాలి... కలెక్టర్ రాజర్షి షా



**తలమడుగు ఆగస్టు 30 సూర్య మేజర్ న్యూస్:**

ఆయిల్ ఫామ్ పంట వేసుకోవడానికి ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తూ సబ్సిడీ అందిస్తుందని ఆయిల్ ఫామ్ పంట రైతులకు లాభాలను తీసుకొచ్చే పంట అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. తలమడుగు మండలంలోని బరంపూర్ శివారులో గల ఆయిల్ ఫామ్ నర్సరీను సందర్శించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన నర్సరీలో 3 లక్షల మొక్కలు ఉన్నాయని జిల్లాలో 1 లక్ష 15 వేల మొక్కలు ఇంతవరకు నాటమని. ఈ ఏడాది 2100 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు చేయాలని టార్గెట్ ఉందని అందులో ఇప్పటివరకు 1500 ఎకరాలలో రైతుల పొలాలను పరిశీలించడం జరిగిందని టార్గెట్ ను పూర్తి చేయడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. పత్తి సోయాబీన్ గోడౌన్ లలో ఉంది కాబట్టి ప్లాంటేషన్ అక్టోబర్ నుంచి వేసుకోవడానికి నిర్ణయించడం జరిగిందన్నారు. రైతులు ఎక్కడైనా ఈ పంటను వేసిన వారికి కొనే విధంగా ఏర్పాటు చేస్తామని ధైర్యాన్నిచ్చారు. రైతులు పొలాల్లో ప్లాంటేషన్ చేసుకునేటప్పుడు కూలీలకు ఉపాధి హామీ రూపంలో రైతులపై ఎలాంటి భారం లేకుండా చూసుకుంటామని మొదటి ఏడాదిలో నిర్వహణ కోసం డ్రిప్ సబ్సిడీ అందిస్తామని రెండవ సంవత్సరంలో ఆయిల్ ఫామ్ సాగు ప్రక్రియలో కూలి ఛార్జ్ ఏవైతే ఉందో వాటిని ఉపాధి హామీ



పథకంలో కూలీలకు డబ్బులు చెల్లిస్తామని రైతులు దాని గురించి కంగారు పడద్దని తెలిపారు. ఆయిల్ ఫామ్ వేసుకోవడం వల్ల రైతులకు లాభాలు తప్ప నష్టాలు లేవని లాభాలతో సబ్సిడీలు కూడా అందుతాయని మద్దతు ధరకు పంటను అమ్మవచ్చని పూర్తిగా కంపెనీ వారు చూసుకుంటారని ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు ఉత్సాహం చూపించాలని కోరారు.

### రుణమాఫీ రాలేదని కంగారు పడకండి త్వరలో రుమాఫీ అవుతుంది

రెండు రోజుల నుంచి రుణమాఫీకి సంబంధించిన కుటుంబ సభ్యుల నిర్ధారణ కాలేని రైతులను కలుస్తూ అందులో భాగంగా సుంకిడి రైతు వేదికలో కుటుంబ సభ్యుల నిర్ధారణ ఎలా జరుగుతుందో పరిశీలించారు. రైతులకు ఎలాంటి సమస్యలు రాకుండా మండల వ్యవసాయ అధికారి క్లస్టర్ విస్తీర్ణ అధికారులు చూసుకోవాలని కోరారు. ప్రభుత్వం అందించిన యాప్ లో భర్త ది గానీ భార్యది గాని ఆధార్ ఫోటో యాడ్ చేయడం ఉంటుందని అన్నారు. ఆధార్ డీటెయిల్స్ లో ఏవైనా తప్పుగా ఉంటే వాటిని సరి చేసుకొని మీ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ కు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. రుణమాఫీ పై ప్రభుత్వం అన్ని విధాల రైతులకు లాభం జరిగేలా ఏర్పాట్లు చేస్తుందని ఎలాంటి సమస్యలైనా త్వరలో పూర్తిచేసి రైతులకు రుణమాఫీ అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని రైతులు ఎవరు కూడా కంగారు పడాల్సిన అవసరం లేదని కలెక్టర్ రైతులకు ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రాజ్ మోహన్, ఎంపీడీవో శేఖర్, ఏవో ప్రమోద్ రెడ్డి, ఆయిల్ ఫామ్ కోఆర్డినేటర్ రమేష్,మండల అధికారులు గ్రామస్తులు రైతులు తదితరులు ఉన్నారు.



## ఇచ్చోడ కాంగ్రెస్ పార్టీ కి షాక్

### - బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఇ చ్చోడ మాజీ ఎంపిటీసీ జాహెద్

**ఇచ్చోడ ఆగష్టు 30 సూర్య మేజర్ న్యూస్**

బోథ్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఓ ఎంపీటీసీ సభ్యుడు ఇచ్చోడ కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇచ్చాడు. శుక్రవారం బోథ్ ఎ మ్మెల్యే అనిల్ జాదవ్ నివాసం లో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాద వ్ చేతులమీదుగా కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ ఎస్ పార్టీలో చేరి కండువా కప్పుకున్నారు. ఇచ్చో డ మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎస్ కె జాహెద్ కు బోథ్ ఎమ్మె ల్యే అనిల్ జాదవ్ బిఆర్ ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ ఎస్ పార్టీ మం డల కన్వీనర్ ఏనుగు కృష్ణా రె డ్డి, మాజీ ఎంపీపీ ప్రీతం రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు శివారెడ్డి, ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, మైనా రిటీ నాయకులు అబ్దుల్ సాబీ ర్, గణేష్ వివిధ మండలాల నా యకులు, కార్యకర్తలు అభిమా నులు పాల్గొన్నారు.



## బీజేపీ సభ్యత్వం నమోదు వేగం చేయాలి

**గుడిహత్నూర్,ఆగస్ట్, 30, మేజర్ సూర్య న్యూస్:**

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతంచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు పతంగి బ్రహ్మానంద్ అన్నారు మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో పార్టీ ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం పై సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారుఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్లమెంట్ కో కన్వీనర్ మయూరి జేకటే హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమానికి ప్రతి గ్రామంలో విజయవంతం చేయాలని గత కన్న ఎక్కువ సంఖ్యలో సభ్యత్వం నమోదు చేసి 17 కోట్ల



సభ్యత్వం మన రికార్డులు మళ్ళీ అధిగమించాలని అన్నారు కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల వల్ల సామాన్య జనం భారతీయ జనతా పార్టీ వైపు సానుకూలంగా ఉన్నారని ప్రతి వ్యక్తి పార్టీలో చేర్చుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు కేంద్రేశివ, బిజెపి అధికార ప్రతినిధిడాక్టర్ లక్ష్మణ్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు గణేష్ పాటిల్, బిజెపి నాయకులు శైలేందర్, సుధాకర్ రెడ్డి, వామన్ పటేల్,ఉత్తం చాటేసంబాజీ జగన్ బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42% రిజర్వేషన్ చేశాకే ఎన్నికలు చేయాలి - మండల అధ్యక్షులు రవికాంత్ యాదవ్

**తలమడుగు ఆగస్టు 30 సూర్య మేజర్ న్యూస్:**

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వం బీసీల కులగణన చేపట్టి, 42% రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకల రవికాంత్ యాదవ్ అన్నారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్ ప్రభాకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి లో బీసీ డిక్లరేషన్ సభలో బీసీ కులగణన జరిపి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి బీసీ కుల గణన జరిపి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని



ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు తోట వెంకటేష్, మేకల వెంకన్న, ఆశన్న యాదవ్, ఆసం రవీందర్, గాజుల సాంబశివ్, వామన్, శ్రీనివాస్, పిడుగు వెంకన్న, రామ్ కిషన్, సురేష్, లచ్చన్న, వివిధ గ్రామాల బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నాగభూషణం పాఠశాలలో

## 40 దేశాల కరెన్సీ ప్రదర్శన

**బోథ్, ఆగష్టు 30,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలోని నాగభూషణం పాఠశాలలో 40 దేశాల కరెన్సీ, నాణేలు ఆయా సందర్భాలలో విడుదల చేసిన మహనీయుల,జయంతి, వర్ధంతి లా సమయాలను తెలియజేశారు. నిజాం కాలం నాటి నాణాలు 1905,1910,బ్రిటిష్ వారి నాణేలు, (1అన) నాటి రాగి నాణాలు, వెండి నాణెం ప్రదర్శించడం జరిగింది.నాణాల ప్రదర్శన తో పాటు ఆ నాణాలు ఏ సందర్భం లో విడుదల చేశారో ఇంకా వివిధ కరెన్సీ నోట్ల పై ఉన్న జాతి పితల



చరిత్రను ఆ దేశాల యొక్క రాజధానుల గురించి వివరించడం జరిగిందీ.చరిత్రను నాణాల ద్వారా భావితరాలకు అందించడమే తన ఉద్దేశమని రాజ్ కుమార్ బాశెట్టి అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు,అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లాప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్ భాశెట్టి స్థానిక సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేష్ పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలి : టీజీవీపీ డిమాండ్ - టీజీవీపీ




**నిర్మల్, ఆగష్టు 30, సూర్య మేజర్ న్యూస్**

తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర టీజీవీపీ ఆర్గనైజేషన్ సెక్రటరీ మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కొట్టురి ప్రవీణ్ కుమార్ శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ నిర్మల్ జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ కళాశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి. అటువంటి ప్రైవేటు కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎలాంటి పర్మిషన్లు లేకుండా కనీస మౌలిక వసతులు లేవు కానీ విచ్చలవిడిగా కళాశాలలకు పర్మిషన్లు ఇవ్వడం జరిగింది. పేద విద్యార్థుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి కళాశాలలపై చర్యలు తీసుకోవాలి. అక్రమంగా వెలసిన కళాశాలను మూసివేయాలని టీజీవీపీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ సాయి చరణ్ కో కన్వీనర్ జాదవ్ మిథున్ గణేష్ రామకృష్ణ, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం

**జైనూర్ ఆగస్టు30 సూర్య మేజర్ న్యూస్**

కుమ్రమ్ భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో రోజు రోజుకు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం పెరిగి



ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది. విద్యుత్ వినియోగ దారులకు ఉన్న సమస్యల తో పాటు స్థానికులకు ఇబ్బందులు కలిగే శాఖ పరమైన పనుల్లో ఆ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దీంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనన్న ఆందోళన లో జైనూర్ వాసులు ఉండగా అధికారుల తీరు పై మండిపడుతున్నారు.విద్యుత్ వినియోగదారులకు బంధువులు కలగకుండా



వారికి శాఖ పరమైన సేవలు అందించాల్సిన వీద్యుత్ శాఖ అధికారులు వారి బాధ్యతలు పట్ల నిర్లక్ష్యం వహిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాయంత్రం సమయంలో ఏ విద్యుత్ స్తంభం వద్దనో లేదా ఎక్కడైనా స్పార్క్ అయి విద్యుత్ సరఫరా నిలిచిపోతే ఆ సమస్య రెండో రోజు పరిష్కారం పొందుతున్నది. దీంతో ఆ ప్రాంతవాసులు రాత్రంతా అంధకారం అనుభవించాల్సిన పరిస్థితి స్థితి నేల పని ఉంది. విద్యుత్ మీటర్ వద్ద స్పార్క్ అయితే ఆ సమస్య శాఖాధికారులకు తెలిపిన నెలల తరబడి స్పందించడం లేదని దీంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నట్లు వినియోగదారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా జైనూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ప్రాంతంలో ప్రధాన రోడ్డు పై నుండి 3 పేస్ విద్యుత్ లైన్ రోడ్డుకి ఆ వైపు వెళుతుంది. ఈ త్రీ ఫేస్ విద్యుత్ తీగలు కలిగి ఉన్న విద్యుత్ స్తంభం విరిగిపోయి ప్రమాదకరంగా ఉన్నప్పటికీ విద్యుత్ శాఖ అధికారులు ఆ విద్యుత్ స్తంభాన్ని మార్చకుండా కేవలం కర్రెతో కట్టి అలానే ఉంచారు. ఓకే విద్యుత్ స్తంభం పై విద్యుత్ తీగలు ఎక్కువగా వేలాడుతుండటంతో తరచుగా విద్యుత్ స్పార్క్ జరగడము, విద్యుత్ సరఫరా నిలిచిపోవడం సాధారణంగా జరుగుతూనే ఉంది. విరిగిపోయి ఉన్న విద్యుత్ స్తంభం ఎప్పుడు పడిపోతదో ఎప్పుడు ప్రమాదం చోటు చేసుకుంటుందోనని ఆ ప్రాంతవాసులు భయాందోళనకు గురవుతున్నారు. అంతేకాకుండా నూతనంగా మండల కేంద్రంలో మంజూరు అయిన మైనారిటీ గురుకుల పాఠశాల కు 3 ఫేస్ విద్యుత్ సరఫరా చేశారు. విద్యుత్ సరఫరా కన్నా ముందు లక్షల రూపాయలు డి డి తీసుకొని పనులు చేపట్టగా అక్కడ అమర్చిన ట్రాన్స్ఫార్మర్ వద్ద ఎలాంటి కంచె గాని, ప్రమాదం జరగకుండా ఉండేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో ప్రమాదం పొంచి ఉంది. ఇప్పటికైనా ఉన్నత శాఖ అధికారులు స్పందించి మండల విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.



## అధికార కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఎంపీటీసీ

**నేరడిగొండ,ఆగస్టు30,సూర్య న్యూస్**

కాంగ్రెస్ అబద్ధాల హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రాష్ట్ర అధికార కాంగ్రెస్ పార్టీ నచ్చకపోవడంతో దాని వీడి బిఆర్ఎస్ పార్టీలోకి చేరుతున్నారని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలోని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నివాసంలో పలువురు నాయకులతో కలసి కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఇచ్చోడ ఎంపీటీసీ ఎస్కె జాహెద్ కు బోథ్ ఎమ్మెల్యే ఆహ్వానించి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ కృష్ణ రెడ్డి తాజా మాజీలు ఎంపీపీ ప్రీతంరెడ్డి ఎంపీటీసీ శివారెడ్డి ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి మైనారిటీ నాయకులు అబ్దుల్ సాబీర్ గణేష్ వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
శనివారం 31 ఆగస్టు 2024

సెప్టెంబర్ 2 కలెక్టర్ కార్యాలయం ముందు

# ధర్నాను జయప్రదం చేయండి

### - సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు రేగుంట చంద్రశేఖర్

**బెల్లంపల్లి, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్:**

కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మూడుసార్లు అధికారంలోకి వచ్చి అధిక ధరలు పెంచడం ద్వారా సామాన్యులు




ఇబ్బంది పడుతున్నారు. నోట్ల మార్పిడి మరియు కరోనా అనంతరం దేశంలోనే పేద ప్రజలు మరియు చిరు వ్యాపారులు ఒకవైపు పెరిగిన ధరల వలన విద్య వైద్యం ఉపాధి అవకాశాలు లేక బాధపడుతుంటే మరోవైపు కార్పొరేట్ శక్తుల బ్యాంకు రుణాల్ని మాఫీ చేస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలం చెందింది. అదేవిధంగా గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎలక్షన్ సమయంలో వాగ్దానం చేసిన 6 గ్యారంటీలతోపాటు మేనిఫెస్టోలో ఉన్న వాటిని అమలు పరచాలని రైతు రుణమాఫీలో ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన వారికి మాఫీ చేయాలని. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెంటనే ప్రతి పల్లె లు సందర్శించి మలేరియా డెంగ్యూ లాంటి రోగాలతో బాధపడుతున్న ప్రజల్ని ఆదుకోవాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పై ఉంది వీటన్నింటిపై సెప్టెంబర్ రెండున జరిగే జయప్రదం చేయవలసిందిగా సి.పి.ఐ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి మిట్టపల్లి పౌల్, మండల కార్యదర్శి నెన్నల సమ్మయ్య,అందె పురుషోత్తం బడికెల మధు నయ్య, ఏదుల శంకర్, సిరికొండ రాయమల్లు దేవర బోయిన చిన్న శంకర్, అంద మహేష్, పూసల అంజన్న సాజిత్ ,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన

# ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి

**బెల్లంపల్లి, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని ఎం సిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను అమలు చేయాలని ఏం సిఐ పి ఐ యూ పార్టీ జిల్లా



కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కి 9 నెలలు కావస్తున్నా కూడా హామీలు మాత్రం నెరవేర్చడం లేదు ఓడ ఎక్కేదాకా ఓడ మల్లన్న ఓడ దిగాక బోడి మల్లన్న అనేలా ఉందని కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రజల నోట్లో బెల్లం పెట్టి కంట్లో కారం చల్లుతుంది వృద్ధులకు 4000, వికలాంగులకు 6000, 500 రూపాయలకే గ్యాస్ అన్న ప్రభుత్వం ఇప్పటికీ వరకు కూడా అమలు చేయకపోవడం చాలా సిగ్గుచేటుగా ఉంది. ఇక రేషన్ కార్డుల మాటకు వస్తే ఇదిగో పులి అదిగో తోక అన్నట్టుగా వ్యవహరిస్తుంది రేపు మాపు అని కాలయాపన చేస్తూ ప్రజలను మభ్యపెడుతుంది. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం స్పందించి ఎలక్షన్ల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేదంటే ఎం సి పి ఐ యు పార్టీ ఆధ్వర్యంలో, నిరాహార దీక్షలు, ఆమరణ నిరాహార దీక్షలు కూడా చేయనికి వెనుకాడ బొమని ఈ యొక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, ఆరెపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

షరతులు లేకుండా

# రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలి

### - అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

ఏలాంటి షరతులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ప్రతి ఒక్క రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని శుక్రవారం రోజున తిర్యాణి మండలంలోని








కొమరం భీం చౌరస్తాలో తుడుం దెబ్బ మరియు అఖిలపక్షం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. రైతులకు రుణమాఫీ వెంటనే చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో తమ అధికారంలో వచ్చిన తర్వాత ప్రతి ఒక్క రైతుకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని ఇప్పుడు ఇచ్చిన హామీని తుంగలో, తొక్కుతూ షరతుల పేరట రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల హామీలలో ఇంట్లో ఒక్కరికే రుణమాఫీ చేస్తామని చెప్పారా అంటూ ప్రశ్నించారు. అలా అంటే ఇంటికి ఒక్క ఓటేసే వాళ్ళమని. ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ బుద్ధి బయటపడిందని అఖిలపక్ష నాయకులు పేర్కొన్నారు అనంతరం రెబ్బెన ఎస్ఐ చంద్రశేఖర్ ప్రజలకు ఇబ్బంది అవుతుందని రాస్తారోకోను విరమింప చేయాలని కోరడంతో అక్కడినుండి తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తాసిల్దార్ సునీల్ కుమార్ దేశ్పాండే కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి వేడ్మ భగవత్ రావు, మాజీ జెడ్పిటిసి ఆత్రం చంద్రశేఖర్, పిఎసిఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గుణవంత్ రావు, మాజీ ఎంపిటిసి రమేష్ గౌడ్ బిజెపి పార్టీ అధ్యక్షులు పులి వెంకటేష్, వివిధ పార్టీల నాయకులు పోలస రమేష్, వాసాల సత్యనారాయణ, ఆకుల సత్తయ్య,మడవి శ్రీరాములు, రైతులు, ఆదివాసి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీజే లకు పరిమిషన్ లేదు... సీఐ ఫణిందర్



**తలమడుగు ఆగస్టు 30 సూర్య మేజర్ న్యూస్:**

గణపతి ప్రతిష్టించిన రోజు నుంచి నిమజ్జనం అయ్యే వరకు భక్తిశ్రద్ధలతో ఎలాంటి ఆటంకాలు కలవకుండా వారి వారి యూత్ గణేష్ ఉత్సవాల కమిటీ సభ్యులు చూసుకోవాలని రూరల్ సీఐ ఫణిందర్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో శుక్రవారం రోజు పీస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. రూరల్ సీఐ ఫణిందర్,ఎస్సై అంజమ్మ లు మాట్లాడుతూ ముఖ్యమైన విషయాలు సూచించారు అవి ఏంటంటే ప్రతి గణేష్ మండపం వాళ్లు ఆన్లైన్ చేయించుకోవాలి.మండపం దగ్గర ఎప్పుడు ఇద్దరూ సభ్యులు ఉండాలి.డీజే లకు అనుమతులు లేవు.గణేష్ దగ్గర ఎలాంటి ఆటంకాలు కలిగిన బాధ్యులు కమిటీ సభ్యులే. విద్యుత్ శాఖ అనుమతి తీసుకొని మండపాల్లో విద్యుత్ ను వినియోగించుకోవాలి. శాంతి భద్రతలకు ఏలాంటి ఆటంకాలు కలగకుండా భక్తి శ్రద్ధలతో గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని మండపం దగ్గర ఏలాంటి సమస్య వచ్చిన మా ఫోన్ నెంబర్లు సీఐ: 87126 59915, ఎస్సై: 8712 659 928 సంప్రదించగలరు అంతేకాదు 100 డైల్





కాల్ చేసి మీ సమస్యలు చెప్పిన మేము వెంటనే అక్కడికి చేరుకొని ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని అన్నారు. మండల ప్రజలు యువకులు మాకు సహకరించగలరని కోరారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటి వాటికి నీళ్లను అందించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని సీఐ ఫణిందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఖైజర్ , గణేష్ ఉత్సవ కమిటీ నాయకులు నల్ల పద్మాకర్ రెడ్డి, దాతాజీ కిరణ్ ఆయా గ్రామాల యూత్ అధ్యక్షులు యువకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి .. ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ, ఆగష్టు 30,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని ఎమ్మెల్యే నివాసంలో 325500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పంపిణీ చేశారు. లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పథకాన్ని ప్రతి ఒక్కరూ పేద ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.



### హెచ్.ఐ.వి. నియంత్రణపై

# ప్రత్యేక కార్యక్రమాలు

### - జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్

**మంచిర్యాల,ఆగస్టు30, సూర్య మేజర్ న్యూస్ :**

హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ కొరకు జిల్లాలో ప్రత్యేక



కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ అధికారి హరీష్ రాజ్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన దిశ కార్యక్రమంలో భాగంగా హెచ్.ఐ.వి. ఎయిడ్స్ స్క్రీనింగ్ పరీక్షలపై పల్లె దవాఖానాలు, ఆయుషామ్మన్ ఆరోగ్య కేంద్రాలు, ఉప కేంద్రాల సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలకు శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ హెచ్.ఐ.వి. ఎయిడ్స్ నియంత్రణ దిశగా జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహంచాలని తెలిపారు. జిల్లాలోని ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ పై పరీక్షలు చేయడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని పరీక్షలు నిర్వహించుకొని వైద్య సేవలు పొందాలని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా చర్యలు చేపట్టడంతో పాటు గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఇంటింటికి తిరుగుతూ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు పాటించవలసిన జాగ్రత్తలపై వివరించాలని, వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని నిర్ణీత ఫార్మాట్లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రాల పరిధిలో గర్భం దాల్చిన మహిళలు తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, సకాలంలో పరీక్షలు నిర్వహించి టీకాలు వేయాలని, అవసరమైన మందులు అందించాలని, ఆసుపత్రులలో ప్రసవాలు చేసుకునే విధంగా వివరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉంటూ ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అసంక్రమణ వ్యాధుల నిర్ధారణ, మందుల పంపిణీ, టెలీ మనస్ తో పాటు వైద్య–ఆరోగ్యశాఖ పరిధిలో నిర్వహించే రాష్ట్రీయ, జాతీయ కార్యక్రమాలలో తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య–ఆరోగ్యశాఖ ఉప వైద్యాధికారి డా. సుధాకర్ నాయక్,వైద్యాధికారులు డా.ప్రసాద్, డా.సీతారామరాజు, డా.ఎస్. అనిత, డా.అనిల్, డి.పి.ఓ.ప్రశాంతి, ఎయిడ్స్ జిల్లా అధికారి నీలిమ రాజేష్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సదరం శిబిరాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

### - జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారాం

**ఆసిఫాబాద్ ప్రతినిది 30 ఆగస్టు సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో సెప్టెంబర్ 10వ తేదీ నుండి నిర్వహించనున్న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించు సదరం శిబిరాలను అర్హత గల వారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 10వ తేదీన మూగ/చెవిటి, మానసిక వైకల్యం, 17న కంటి చూపు, 21, 24 తేదీలలో ఎముకల సమస్యలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శిబిరాలకు హాజరు అయ్యేవారు ప్రాథమిక ఆరోగ్య సేవా కేంద్రంలో వికలత్వ పరీక్ష చేయించుకుని స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత నిర్ణీత తేదీలలో వికలత్వ ఆరోగ్య పరీక్ష పత్రాలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు. అర్హత గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోండి

### - మండల విద్యాధికారి మైసాజీ

**ముధోల్,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన ముధోల్ లోని కేజీబీవీలో ఖాళీల భర్తీ కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి గడ్వాలే మైసాజి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఖాళీగా ఉన్న పోస్టులకు దరఖాస్తు చివరి రోజు (శనివారం)నేడేనని



తెలిపారు. కేజీబీవీలో స్కావేంజర్ పోస్టుతో పాటు అసిస్టెంట్ కుక్ పోస్టు ఖాళీగా ఉన్నాయన్నారు. ఇంకా దరఖాస్తు చేసుకొని అభ్యర్థులు ఆగస్టు 31 సాయంత్రం 4:00 వరకు పూర్తి చేసిన దరఖాస్తులను సమర్పించాలన్నారు. ఏడవ తరగతి వరకు చదువుకున్న మహిళ అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తులను మండల విద్యా వనరుల కేంద్రంలో అందించాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఎంఆర్సి కార్యాలయంలో సంప్రదించాలని విన్నవించారు.

## గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**జైనూర్ ఆగస్టు30 సూర్య మేజర్ న్యూస్**

గుట్టుచప్పుడు కాకుండా సాగు చేస్తున్న నిషేధిత గంజాయి మొక్కలను జైనూర్ ఎస్సై సాగర్ పోలీస్ సిబ్బందితో కలసి దాడులు నిర్వహించి పట్టుకున్నారు. శుక్రవారం సాయంత్రం 5గంటలకు జైనూర్ ఎస్సై సాగర్ తెలిపిన వివరాల ప్రకారం.. జైనూర్ మండలం గౌరీ కోలం గూడా గ్రామానికి చెందిన సీడాం రాము తన వ్యవసాయ పంట పొలంలో పత్తి పంటతో పాటు 30 గంజాయి చెట్లను




సాగుచేస్తున్నాడు. విషయం తెలుసుకున్న రెబ్బెన పోలీసులు అక్కడికి చేరుకొని 30 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ సుమారు రూ.3లక్షలు ఉంటుందని తెలిపారు.. సిడాం రామును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాగర్ తెలిపారు.. గ్రామంలో ఎవరైనా గంజాయి మొక్కలు పెంచిన అమ్మిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో జైనూర్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులు మత్తుకు బానిసై జీవితాల్ని నాశనం చేసుకోవద్దు.

**బోథ్, ఆగష్టు 30,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండలలోని మర్లపల్లి గ్రామంలో గల జిల్లా ప్రజా పరిషత్ సి.ఐ రమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యల పై అవగాహనా సధస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతు సమాజంలో మహమ్మారిగా మారిన గంజాయి డ్రగ్స్ వినియోగానికి యువత దూరంగా ఉండాలని అన్నారు డ్రగ్, గంజాయి వంటి వ్యసనాలకు లోనైనట్లయితే జీవితం నాశనం అవుతుందని వివరించి చెప్పారు. మాదకద్రవ్యాలకు అలవాటుపడ్డ వ్యక్తి ఆరోగ్యం తొందరగా పాడైపోతుందని, మాదకద్రవ్యాలకు అలవాటైపోయిన వ్యక్తి ఎలాంటి పనిచేయలేక మత్తులో తప్పుడు పనులు చేసే ఆస్కారం ఉందని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసై తమబంగారం లాంటి భవిష్యత్తును పాడు చేసుకోవద్దు అని యువతకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




### బెల్లంపల్లి మండల ప్రైవేట్ స్కూల్

## అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**బెల్లంపల్లి, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండల ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం పట్టణంలోని ఎడ్యూకేర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జరిగాయి. ఈ ఎన్నికలు సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేంద్రపాణి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్ ల పర్య వెక్షణలో జరిగాయి.



బెల్లంపల్లి మండల గౌరవ అధ్యక్షులుగా పైడాకుల రాజన్న,(రైజింగ్ సన్ స్కూల్),బెల్లంపల్లి మండల ప్రెసిడెంట్ సొల్లేటి సందేశ్ రెడ్డి, (రాజా ఎడ్యుకేర్ స్కూల్),జనరల్ సెక్రెటరీ పాటిబండ రామకృష్ణ, (లిటిల్ ఫ్లవర్ స్కూల్), బెల్లంపల్లి మండలగౌరవ సలహాదారుడుగా గొడుగుల సంజీవ్ (శ్రీ చైతన్య స్కూల్),వీరిని ట్రస్మా ఆధ్వర్యంలో నియమించారు.

## వైన్స్‌లో జరిగిన చోరిని చేదించిన పోలీసులు

**ఆదిలాబాదు,సూర్య మేజర్ న్యూస్**

నేరెడిగొండ మండలంలో వరుస వైన్స్ దొంగతనాలకు పాల్పపడుతున్న కేసును చేధించిన పోలీసులు,ఇచ్చోడా సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమేష్, నేరడిగొండ యస్ ఐ శ్రీకాంత్ నిందితుల వివరాలను పత్రిక సమక్షంలో ఉంచారు.సి ఐ అందించిన వివరాల ప్రకారం ఉమ్మడి ఆదిలాబాద్‌లో వరుస చోరీలకు పాల్పడుతున్న



ముఠాలో పది మంది నిందితులను పట్టుకున్నట్టు చెప్పారు. నేరడిగొండ వరుణ్ వైన్స్‌లో రెండు రోజుల క్రితం ఈ ముఠా చోరికి పాల్పడ్డారని మండలం లోనే కాకా జిల్లాలో అనేక చోట్ల ఈ ముఠా చోరికి పాల్పడినట్టు విచారణలో తెలిందన్నారు .వీరు ఉమ్మడి ఆదిలబాద్ లో ఆసిఫాబాద్, మంచిర్యాల, బజారుహత్నూర్ తదితర ప్రాంతాలలోని వైన్స్ లలో చోరికి పాల్పడినట్టు తెలిపారు. ఈ ముఠా అధిక మొత్తంలో మధ్యాన్ని దొంగలించి బెల్టు షాపులకు విక్రస్తుందని ఈ చోరీ ముఠాకి సంభందించిన కీలక నాయకుడు మధ్యాన్ని ఇతర రాష్ట్రాలకు సైతం పంపిణి చేసే వారని నిందితుల విచారణలో తెలిందని సి ఐ తెలిపారు.ఆదిలాబాద్ జిల్లాలోని కెఆర్కే కాలానికి చెందిన చౌహన్ రవి, పదిమంది స్నేహితులతో కుడి జిల్లాలోని పలు వైన్సులో చోరికి పాల్పడుతున్నారని ఈ ముఠాకి చెందిన ప్రధాన సూత్రాధారి అయిన చౌహన్ రవి పరారి లో ఉన్నాడని అతని కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని సి ఐ చెప్పారు. ఈ ముఠా నుండి నేరడిగొండ వైన్స్ కు చెందిన 22 వేల నగదు, 50 వేల విలువ గల లిక్కరును దుండగుల నుండి పోలీసులు స్వాదిన పరుచుకున్నట్టు వివరించారు.

## నేడే జిల్లాకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి రాక

**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

నేడు జిల్లాకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రానున్నారని పి.ఎస్.టు ఉపముఖ్యమంత్రి టి.భాస్కరశర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31న మధ్యాహ్నం 3.10 గం.లకు జిల్లాలోని చెన్నూర్లో ఏర్పాటు చేసిన 11 మెగావాట్ల సోలార్ ప్లాంట్ (హైబ్రిడ్ మోడ్)ను రాష్ట్ర పరిశ్రమలు, ఐ.టి., శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్లతో కలిసి ఆవిష్కరిస్తారని, సాయంత్రం 4 గం.ల నుండి 5 గం.ల వరకు ఎన్.టి.పి.పి.ని సందర్శించి ఫ్లోటింగ్ సోలార్, అడ్మిన్ బ్లాక్, కంట్రోల్ రూమ్, సి.ఓ.2. మెథనాల్ ప్లాంట్, థర్మల్ ప్లాంట్ కొరకు ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలిస్తారని తెలిపారు.

## కార్మికుల సమస్యలపై నిర్వహించే సమావేశాల్లో అన్ని సంఘాలను ఆహ్వానించాలి

### - సిఐటీయు నాయకులు మంద నరసింహారావు

**మందమర్రి టౌన్, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్.**

కార్మికుల సమస్యలపై చర్చించే సమావేశాల్లో సింగరేణి యాజమాన్యం అన్ని సంఘాలను ఆహ్వానించాలని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేజ్ బోర్డ్ మెంబర్ మంద నరసింహారావు డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటీయు) ఆధ్వర్యంలో పెండింగ్ సమస్యలపై చేస్తున్న పోరాటంలో భాగంగా శుక్రవారం కాసిపేట 1 గని పై మేనేజర్ భూ శంకరయ్య కు పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిట్ అసిస్టెంట్ పిట్ సెక్రటరీలు దెబ్బటి తిరుపతి ఎన్ శ్రీధర్ ల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మందా నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన సంఘంతో చర్చలు నిర్వహిస్తామని చెప్పిన యాజమాన్యం ఇప్పటివరకు గెలిచిన సంఘానికి గుర్తింపు పత్రం ఇవ్వకుండా పరోక్షంగా అనధికారికంగా సేఫ్టీ ఇతర సమావేశాలకు పిలుచుకుంటూ సమస్యలపై మాత్రం చర్చలు నిర్వహించడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా యాజమాన్యం గెలిచిన సంఘానికి గుర్తింపు పత్రం ఇవ్వనందున అన్ని యూనియన్లను తో కార్మిక సమస్యలపై సమావేశాలు నిర్వహించి ఎంతోకాలంగా కార్మికులు ఎదురుచూస్తున్న సొంతింటి కల అలవెన్స్ లపై, ఐటి మాఫీతో పాటు వెంటనే లాభాలను వెల్లడించి, లాభాల వాటాకై కార్మిక సంఘాలను పిలిచి మాట్లాడాలని, అంతేకాకుండా మస్టర్లు నిండిన బదిలీ వర్కర్లను రెగ్యులర్ చేయాలని, రిటైర్డ్ కార్మికుల రివైజ్డ్ పెన్షన్ గ్రాట్యూటిని చెల్లించాలని, ఆన్లైన్ చేసిన సీఎంపిఎఫ్ లో అనేక తప్పులు ఉన్నాయని, వాటన్నింటిని సరి చేసే విధంగా యాజమాన్యం సీఎం అధికారులతో సంప్రదింపులు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో సిఐటీయు ఆధ్వర్యంలో కార్మికుని ప్రతి వివరాలను ఆన్ లైన్ లో పెట్టాలని ఇచ్చిన వినతి పత్రానికి స్పందించిన యాజమాన్యం, ఏమైనా తప్పులు ఉంటే సరిచేసుకునే అవకాశం ఉన్నందున యాజమాన్యం ఈ విషయంపై గనులపై అవగాహన సదస్సులు నిర్వహించి సరిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా సిఐటీయు యూనియన్ చేస్తున్న పోరాటాలను గమనించి ఆకర్షితులై యూనియన్ పోరాటాల్లో పాలుపంచుకోవడానికి సంపత్, సత్యనారాయణ అనే ట్రామర్లు ముందుకు రాగా వారికి కండువా కప్పి వారిని యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, కార్యదర్శులు అల్లి రాజేందర్, ఉపాధ్యక్షులు రామగిరి రామస్వామి, ఆర్గనైజర్ భేతి భరత్, కల్వల శ్రీనివాస్, కాసిపేట 2 అసిస్టెంట్ పిట్ సెక్రటరీ ధనిశెట్టి సురేష్, నాగరాజు, ప్రశాంత్ అనిల్ కుమార్, గని కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### - జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్**

ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధన మేరకు ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల వివరాలను అధికారులను తెలుసుకున్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ప్రభుత్వ భూములు, చెరువులు, శిఖం భూములకు ఎట్టిపరిస్థితుల్లో అనుమతులు ఇవ్వరాదని తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని





అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో భుజంగ్ రావ్, నిర్మల్, భైంసా, ఖానాపూర్ మున్సిపల్ కమిషనర్ లు, రాజు, రాజేష్ కుమార్, మనోహర్ లు, పంచాయితీ, రెవెన్యూ, నీటిపారుదల శాఖల అధికారులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## లాభాలను ప్రకటించి, 35 శాతం వాటా కార్మికులకు చెల్లించాలి- ఏఐటీయుసి నాయకులు సత్యనారాయణ

**మందమర్రి టౌన్, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్.**

2023-24 సంవత్సరంలో సింగరేణి సంస్థ గడించిన లాభాల లెక్క తేల్చి, వచ్చిన లాభాల్లో నుండి 35 శాతం వాటాను కార్మికులకు చెల్లించాలని ఏఐటీయుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిని శుక్రవారం సందర్శించి, కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గనిలో గాలి కొరత ఉందని కార్మికులు ఆయనకు తెలుపగా, వెంటనే ఉన్నత అధికారులతో మాట్లాడగా సమస్యను పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందని వారు తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించని పక్షంలో ఏఐటీయుసి ఆధ్వర్యంలో పలు ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, నాయకులు కాసం సమ్మయ్య, మేకల సంతోష్, ప్రేమ్ లాల్, వుదారి శ్రీకాంత్, పంగ చంద్రశేఖర్, బానోతు నాగేశ్వరరావు, సట్ట కొండయ్య, గుమ్మడి సంపత్, భగవాన్ రెడ్డి, ఓ శ్రీకాంత్, జవ్వాజి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించింది..మందమర్రి మండల తహశీల్దార్ సతీష్

**మందమర్రి టౌన్, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్.**

పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందని, రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మందమర్రి మండల తహశీల్దార్ సతీష్ తెలిపారు. మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి, ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సతీష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు ఉంటాయని, హాక్కులకు భంగం కలిగించిన వారు ఎంతటి వారైనా సరే శిక్షార్హులవుతారని అన్నారు. కుల, మత, వర్ణబేధాలు లేకుండా గ్రామంలోని ప్రతి ఒక్కరూ ఐకమత్యంగా సోదర భావంతో ఉంటూ పొన్నారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ ఏఎస్ఐ మాట్లాడుతూ ఒకరు ఇంకొకరిపై వివక్ష చూపితే చట్టరీత్యా నేరం అవుతుందని అన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ఆదిపత్య ధోరణి విడనాడి, కులమతాలకు అతీతంగా, గ్రామ ప్రజలందరు కలిసి మెలసి గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎన్జీఓ దేవరాజ్ మాధవన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సంబంధించిన ఎలాంటి కేసులు గ్రామంలో లేవని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు గ్రామంలోని పలు సమస్యలు తెలుపగా, సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గణపతి, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి ఏ కిషోర్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసు సంతోష్, పెంచాల రాజలింగు, నల్లెల్లి రమేష్, సాటాపూర తిరుపతి, బేర సమ్మయ్య, కాంగ్రెస్ యువజన నాయకులు వినయ్, రవి, భూషణం, నల్లెల్లి ప్రదీప్, మాసు రాకేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ గాజుల రాయమల్లుకు ఘనంగా సంతాప సభ

**రామకృష్ణాపూర్, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్**

సిపిఐ పార్టీ నాయకులు ఆర్కే -1 ఎ ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ సెక్రటరీ కామ్రేడ్ గాజుల రాయమల్లు సంతాప సభ స్తానిక రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న కమ్యూనిటీ హాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు జరిగింది, ఈ కార్యక్రమం లో వారి కుటుంబ సభ్యులు బందు మిత్రులు సీపీఐ పార్టీ పట్టణ మండల రాష్ట్ర నాయకులు వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ నాయకులు బస్తీ వాసులు పలుగోన్నారు, సీపీఐ పార్టీ నుండి సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మేకల దాసు, దగాం మల్లేష్, బొల్లం పూర్ణిమ, జిల్లా సమితి సబ్యులు మిట్ట పెల్లి ఫౌల్, నక్క వెంకట స్వామి, కమలమ్మ, వనం సత్యనారాయణ, కాదండీ సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు గోపతి రాజ్యయ్య, పల్లె రాజు, ఒడ్నాల శ్రీనివాస్, టీఆర్ఎస్ నాయకులు పత్తి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చెన్నూర్ సమ్మయ్య తదితరులు పాల్గోన్నారు.

## ఎండోమెంట్ ఉపన్యాస కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగపరచుకోండి

**మందమర్రి టౌన్, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్.**

విద్య అనేది తెలివికా లేక ఆదర్శానికా అనే అంశంపై మీద సెప్టెంబర్ 2న కార్మెల్ పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నత స్థానంలో ఉన్నటువంటి ప్రొఫెసర్ కె నాగేశ్వరరావు, పూర్వ విద్యార్థులచే నిర్వహిస్తున్న ఎండోమెంట్ ఉపన్యాస కార్యక్రమంలో పట్టణంలోని విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మెల్ అకాడమీ డైరెక్టర్ ఎం జేవియర్ రెక్స్ ఎస్ జే కోరారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులను చైతన్యవంతులను చేసేందుకు కార్మెల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని మొట్ట మొదటి సారిగా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. సెప్టెంబర్ 2న మొదటిసారి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి కార్మెల్ అకాడమీ పూర్వ విద్యార్థి, మాజీ పట్టభద్రుల ఎమ్మెల్సీ, రాజకీయ విశ్లేషకులు, ప్రొఫెసర్ కే నాగేశ్వరరావు హాజరై విద్య అనేది తెలివికా లేకపోతే ఆదర్శానికా అనే అంశంపై 1000 మంది విద్యార్థులకు ఉపన్యాసం ఇస్తారని తెలిపారు. పూర్వ విద్యార్థి ప్రొఫెసర్ కె నాగేశ్వరావు 1974లో కార్మెల్ పాఠశాలలో విద్యను అభ్యసించి, అంచెలంచెలుగా ఎదిగి, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్గా విధులు నిర్వహించడంతో పాటు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పట్టభద్రుల ఎమ్మెల్సీగా ప్రజలకు సేవలు అందించారని, ప్రస్తుతం రాజకీయ విశ్లేషణకుడిగా ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులను ఎండోమెంట్ ఉపన్యాస కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ ఎండోమెంట్ ఉపన్యాస కార్యక్రమానికి హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకుని, మెదోశక్తిని పెంచుకోవాడానికి విద్యార్థులకు ఈ కార్యక్రమంఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్కే- 4 ఏరియాలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం చేపట్టిన పోలీసులు.

**రామకృష్ణాపూర్, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్:**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల ఆర్కే 4 ఏరియాలో రామగుండం పోలీస్కమీషనర్శ్రీనివాస్ అదేశాల మేరకు, మంచిర్యాలడి.సి.పి భాస్కర్.పర్యవేక్షణలో బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం శుక్రవారం ఉదయం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా మందమర్రి సీఐ. శశిధర్ రెడ్డి మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు ప్రజల రక్షణ,భద్రత పోలీస్ బాధ్యత అనీ,కాలనీలలో ఎవరైనా కొత్త వ్యక్తులు, పాత నేరస్తులు మరియు ఎవరైనా అనుమానస్పదంగా వ్యక్తులు షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని,యువత చెడు అలవాట్లకు గంజాయి,మద్యం,డ్రగ్సలకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా ఏవైనా సమస్యలుంటే 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్,వాట్సాప్ కాల్స్లకు స్పందించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని,చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరు కలిగి ఉండాలి అన్నారు.స్వీయ రక్షణ కొరకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా సీసీ. కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతా పరమైన అంశాలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రామకృష్ణాపూర్ ఎస్.ఐ రాజశేఖర్ మాట్లాడుతూ సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ, ఆత్మ హత్యలు, లైంగిక వేదింపులు, గంజాయి వంటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న దురాచారాల పై వివిధ చట్టాలపై ప్రజలను చైతన్యం చేస్తూ మరియు షీ టీమ్, డయల్ 100 , పలు అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది, ఏదైనా సమాచారం అందించిన వారి పేర్లు గొప్యంగా ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమం లో సుమారు 73 ద్విచక్ర వాహనాలు, ఒక కారు, ఒక ఆటో లను అదుపులోకి తీసుకోని అందులో సరైన పత్రాలు లేని వాటికీ జరిమానా విధించి, నెంబర్ ప్లేట్స్ లేని ద్విచక్ర వాహనాలను పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు